ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 28.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్ లోని జేవర్ లో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు.

2. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అంతరాయాలు ఏర్పడ్డా, భారత్ లో ఎలాంటి ప్రభావం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. ఢిల్లీని ప్రపంచ స్థాయి మీడియా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు, ప్రసార మాధ్యమం, వినోద రంగాలను పటిష్టం చేసేందుకు, ఢిల్లీ ప్రభుత్వం నిన్న ప్రసార భారతితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

4. ఐపీఎల్ 19వ సీజన్ లో భాగంగా ఈరోజు బెంగళూరులో జరగనున్న మొదటి మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు -సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి.

----------------------------------

**PM MODI- NOIDA AIRPORT**

ఉత్తరప్రదేశ్ లోని జేవర్ లో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు. సుమారు 11 వేల 200 కోట్ల రూపాయల వ్యయంతో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. పర్యావరణ హితంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా దీనిని రూపొందించారు. దేశంలోని అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ప్రాజెక్టులలో నోయిడా విమానాశ్రయం ఒకటి. ఇది ఎటువంటి కర్బన ఉద్గారాలను విడుదల

చేయదు. భారత్ ప్రపంచ విమానయాన కేంద్రంగా ఎదగడంలో ఈ విమానాశ్రయ ప్రారంభం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ దేశంలోని విమానాశ్రయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, ప్రాంతీయ, అంతర్జాతీయ అనుసంధానాన్ని పెంచుతుంది.

**NSD**

**-------------------------**

**MORN. PM - CMs WEST ASIA**

పశ్చిమాసియాలో మారుతున్న పరిణామాల నేపథ్యంలో దేశ ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని, ఇంధన భద్రత, ప్రజా ప్రయోజనాలు కాపాడటం, పరిశ్రమలు, సప్లై చైన్లను పటిష్టం చేయడం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు భారత్ పై వాటి ప్రభావంపై ప్రధానమంత్రి నిన్న ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో దృశ్యమాధ్యమంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు ప్రణాళిక, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని ఉద్ఘాటించారు. దేశంపై ఎటువంటి ప్రభావమున్నా, సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు 'టీమ్ ఇండియా' విధానంతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా పనిచేస్తే సవాళ్లను విజయవంతంగా అధిగమించవచ్చని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**-------------------------**

**SHAH- WEST ASIA**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అంతరాయాలు ఏర్పడ్డా, భారత్ లో జనజీవనంపై ఎలాంటి ప్రభావం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈ సంక్షోభాన్ని దేశం సమర్థవంతంగా ఎదుర్కొందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన ఒక ప్రైవేట్ మీడియా సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి... గత దశాబ్ద కాలంగా పెట్రోలియం నిల్వలను పటిష్టం చేసేందుకు, భద్రపరిచేందుకు ప్రభుత్వం తీసుకున్న నిరంతర చర్యల వల్ల ఇంధన సరఫరాలో స్థిరత్వం చేకూరిందని తెలిపారు. పలు దేశాల్లో ఇంధన ధరలు భారీగా

పెరిగినప్పటికీ, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలపై ఎలాంటి ప్రభావం లేదని ఉద్ఘాటించారు. అనేక దేశాలు ఇంధన వినియోగంపై తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, ఈ సంక్షోభ సమయంలో భారత్ స్థిరంగా నిలిచిందని అమిత్ షా అన్నారు.

**NSD**

---------------------------

**VP - JHARKHAND VISIT**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు జార్ఖండ్ లో పర్యటిస్తారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జన్మస్థలమైన ఉలిహాతు గ్రామంలో ఆయన వారసులను కలిసి, బిర్సముండా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం రాంచీలో జరిగే IIM రాంచీ 15వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ సందర్భంగా 'వర్చువల్ రియాలిటీ కేస్ రిపోజిటరీ'ని కూడా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ లు పాల్గొంటారు.

**NSD**

---------------------------

**DGCA- VVIPs GUIDELINES**

ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు వంటి వివిఐపిల విమాన ప్రయాణాల సమయంలో భద్రతను మెరుగుపరిచేందుకు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ నిన్న కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో ఇటువంటి ప్రయాణాల సమయంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, వివిఐపిలను తీసుకెళ్లే నాన్-షెడ్యూల్డ్ విమానాలు, హెలికాప్టర్ ఆపరేటర్లకు ఈ నిబంధనలు వర్తిస్తాయని డిజిసిఎ తెలిపింది. గతంలో జరిగిన విమాన కార్యకలాపాలను, ముఖ్యంగా ఎన్నికల సమయాల్లో జరిగిన ప్రయాణాలను

విశ్లేషించగా, నిబంధనలను ఉల్లంఘించడం వల్లనే భద్రతకు ముప్పు వాటిల్లినట్లు తరచుగా వెల్లడైందని డిజిసిఎ ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

-------------------------

**SITHARAMAN- WAGLE**

నేపాల్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన స్వర్ణిమ్ వాగ్లేకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభినందనలు తెలిపారు. వాగ్లేతో కలిసి పని చేసేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయని నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------

**PRASAR BHARTI- DELHI GOVT MOU**

ఢిల్లీని ప్రపంచ స్థాయి మీడియా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు, ప్రసార మాధ్యమం, వినోద రంగాలను పటిష్టం చేసేందుకు, ఢిల్లీ ప్రభుత్వం నిన్న ప్రసార భారతితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో భాగంగా, ఢిల్లీ పర్యాటక, రవాణా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం కుదిరింది. సినిమా, టెలివిజన్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ వంటి మీడియా పరిశ్రమలోని కీలక విభాగాలన్నింటినీ ఒకే వేదికపైకి తెస్తూ, అత్యాధునిక సమగ్ర వ్యవస్థను రూపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఈ సందర్భంగా

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మాట్లాడుతూ... ఢిల్లీని అంతర్జాతీయ స్థాయి మీడియా కేంద్రంగా నిలబెట్టడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఈ ప్రాజెక్ట్ ప్రధానమంత్రి

నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా దార్శనికతకు అనుగుణంగా ఉందని, ఇది దేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

**NSD**

-------------------------

## REV. GOYAL-WTO MEETINGS

ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్ణయాధికార ప్రక్రియను పునరుద్ధరించాలంటే నమ్మకాన్ని పునర్నిర్మించాల్సిన అవసరముందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. కామెరూన్ లో నిన్న జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 14వ మంత్రివర్గ సమావేశంలో పీయూష్ గోయల్ పాల్గొన్నారు. సంస్థాగత చట్రం పటిష్టంగా, సభ్య దేశాల ఉమ్మడి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నప్పుడే నిజమైన బహుళ పక్ష వాణిజ్య వ్యవస్థ వర్ధిల్లుతుందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు గల కారణాలను అర్థం చేసుకుంటూ, సమగ్రమైన, నిర్మాణాత్మకమైన సమీక్షను చేపట్టడం ముఖ్యమని అన్నారు. ఈ చర్చలు పారదర్శకంగా, సభ్య దేశాల నేతృత్వంలో సాగాలని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

-------------------------

## SHAH - SIR

నకిలీ పత్రాల ఆధారంగా ఓటర్ల జాబితాలో చేరిన వారి పేర్లను తొలగించడమే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ  ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన ఒక ప్రైవేట్ మీడియా సమావేశంలో ప్రసంగిస్తూ, ఓటర్ల జాబితాల సమగ్రతను, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడమే ఈ ప్రక్రియ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. తమిళనాడు, కేరళం వంటి పలు రాష్ట్రాల్లో ఎటువంటి అభ్యంతరాలు లేకుండానే SIR ప్రక్రియ నిర్వహించినట్లు

తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సజావుగా సాగిందని, పశ్చిమ బెంగాల్ నుంచి మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని పేర్కొన్నారు.

**NSD**

-------------------------

## IPL CRICKET

ఐపీఎల్ 19వ సీజన్ ఈరోజు బెంగళూరులో ప్రారంభం కానుంది. చిన్నస్వామి స్టేడియంలో జరగనున్న మొదటి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఈ మెగా టోర్నమెంట్ మే 31వ తేదీ వరకు కొనసాగుతుంది. RCB కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ సారథ్యంలో తమ సొంత గడ్డపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టైటిల్ డిఫెన్స్ ను ప్రారంభించనుంది. ఆస్ట్రేలియా పేసర్ పాట్ కమిన్స్ గాయం కారణంగా దూరం కావడంతో, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇషాన్ కిషన్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

**NSD**

-------------------------

## EVE IMD- WEATHER

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో భారీ వర్షాల పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈ రోజు ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కురుస్తాయని పేర్కొంది. గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశాలలో ఈరోజు ఉరుములతో కూడిన గాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జమ్మూ కాశ్మీ , లద్దాక్, పంజాబ్, రాజస్థాన్, కేరళం, మాహే, దక్షిణ కర్ణాటక లో ఈరోజు ఉరుములు, మెరుపులు,

ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లో ఇటువంటి పరిస్థితులే నెలకొంటాయని పేర్కొంది.

**NSD**

-------------------------

**IRAN - ISRAEL ATTACK**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇరాన్‌లోని కీలక ఉక్కు, విద్యుత్, అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ నిన్న రాత్రి దాడులను ఉధృతం చేయడంతో ఘర్షణలు మరింత పెరిగాయి. ఈ దాడులు దౌత్యపరమైన ప్రయత్నాలను దెబ్బతీస్తున్నాయని, చర్చల గడువు నిబంధనలకు విరుద్ధమని టెహ్రాన్ ఖండించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సామాజిక మాధ్యమ వేదికగా ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. రెండు అతిపెద్ద ఉక్కు కర్మాగారాలు, అణు కేంద్రాలపై దాడులు చేసినందుకు ఇజ్రాయెల్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**SWATI MP-I**
**28.03.2026**

**MORN. PM-CMs WEST ASIA**

Prime Minister Narendra Modi has emphasized that maintaining economic and trade stability, ensuring energy security, protecting the interests of citizens and strengthening industry and supply chains remained government’s top priorities amid the evolving situation in West Asia. Mr Modi stated this while chairing a high-level meeting virtually with Chief Ministers and Lieutenant Governors of States and Union Territories last evening to review country's preparedness in light of the ongoing West Asia conflict and its potential impact on India. During the meeting, the Prime Minister stressed the need for vigilance, advance planning, and seamless coordination between the Centre and states. He called for a coordinated

Team India approach to effectively manage any potential impact on the country. Mr Modi expressed confidence that by working together as Team India, the country would successfully navigate the emerging challenges. He noted that the situation remains dynamic and requires constant monitoring and swift, adaptive responses.

Drawing from past experience, Prime Minister Modi recalled how the Centre and States worked together as Team India during the COVID-19 pandemic to safeguard supply chains and minimize disruptions. He said the same spirit of cooperation will be key in navigating the current challenges, asserting that collective responsibility and coordination remain India's greatest strength.

**VISHNU/0415 HRS**

**SWATI MP-I 28.03.2026**

**PM MODI-NOIDA AIRPORT**

Prime Minister Narendra Modi will inaugurate the first phase of Noida International Airport at Jewar in Uttar Pradesh today. The Airport has been developed at a total investment of around 11 thousand two hundred crore rupees.

Designed as a sustainable and future-ready infrastructure project, the airport aims to operate as a net-zero emissions facility, incorporating energy-efficient systems and environmentally responsible practices. It is among the largest greenfield airport projects in India and marks a significant milestone in the country's journey towards becoming a global aviation hub.

Envisioned as a key international gateway for the National Capital Region, the airport will strengthen aviation infrastructure and enhance regional and global connectivity. It will serve as the second international airport for the Delhi-NCR region, complementing Indira Gandhi International Airport.

In its initial phase, the airport will have a passenger handling capacity of 12 million per annum, scalable up to 70 million upon full development. The airport will also feature a robust cargo ecosystem, including a Multi-Modal Cargo Hub, featuring an Integrated Cargo Terminal and logistics zones. The facility is designed to handle over 2.5 lakh metric tonnes of cargo annually, expandable to around 18 lakh metric tonnes. <><><>

**CB/DIPENDRA/ROHAN/0453 HRS**

**SKS NP-1 27.03.2026**

**SITHARAMAN- WAGLE**

Union Finance Minister Nirmala Sitharaman today congratulated Swarnim Wagle on his election and appointment as finance minister of Nepal. In a social media post, Ms Sitharaman said that she looks forward to working with Mr Wagle. She added as vibrant democracies, they can work together to fulfil the aspirations of the people.<>

**VISHNU/RISHU/2233 HRS**

**SWATI MP-I 28.03.2026**

**SHAH-SIR**

Senior BJP leader and Home Minister Amit Shah has said, the objective of the Special Intensive Revision (SIR) of electoral roll is to remove the names of infiltrators who have been included in the voters' lists on the basis of fake documents. Speaking at the private media Summit in New Delhi last evening, Mr Shah said, the exercise aims to ensure the integrity and accuracy of voters' lists. He said the SIR process has been carried out in several states, including Tamil Nadu and Kerala, without major concerns being raised. He noted that objections have primarily come from West Bengal, while other states have seen smooth implementation of the exercise.

**(BYTE - AMIT SHAH)**

Referring to governance in Assam, Mr Shah said, the government has ensured peace and stability in the state over the past few years. He said, 13 peace agreements have been signed, leading to nearly 11 thousand individuals laying down arms and joining the mainstream, with many being rehabilitated through employment opportunities. He noted that sustained efforts in peace-building and development have transformed Assam, bringing its growth trajectory closer to that of more developed states.

**(BYTE - AMIT SHAH)**

**CB/VISHNU/ROHAN/0516 HRS**

**SWATI MP-I 28.03.2026**

**SHAH-WEST ASIA**

Home Minister Amit Shah has said that despite global disruptions arising from tensions in West Asia, daily life in India has remained unaffected and the country has managed the crisis effectively. Speaking at the private media's Summit in New Delhi last evening, the Home Minister said, the Government's sustained efforts to strengthen and preserve petroleum reserves over the past decade have ensured stability in supply. Mr Shah highlighted that while several countries have witnessed sharp increases in fuel prices, India has maintained stable supply with almost zero impact on petrol and diesel prices. He noted that many nations have faced severe disruptions, including restrictions on fuel usage and emergency measures, whereas India has remained steady during the crisis.

**(BYTE - AMIT SHAH -**

Mr Shah said, the government has taken long-term measures to enhance energy security, including increasing petroleum reserves and diversifying import sources. He said, India now imports petroleum products from 42 countries as compared to 27 in 2014, ensuring supply resilience. He added that increased LPG production and electrification of nearly 98 percent of railway operations have reduced dependence on fuel and helped manage the current situation. Mr Shah urged citizens to continue purchasing petrol and diesel as per normal requirements and assured that there is no shortage in supply. He also underlined that India's foreign policy remains focused on maintaining balanced relations with all countries while advocating peace and restraint at the global level.

**(BYTE - AMIT SHAH -**

**CB/VISHNU/ROHAN/0503 HRS**

**SWATI MP-I 28.03.2026**

**PRASAR BHARTI-DELHI GOVT MOU**

The Delhi Government has taken a step to strengthen the media and entertainment sector by signing a Memorandum of Understanding with Prasar Bharati to develop the national capital into a global hub. The

agreement was formalised through Delhi Tourism and Transportation Development Corporation at Bharat Mandapam during the International Film Festival in New Delhi yesterday. The initiative aims to create a state-of-the-art integrated ecosystem bringing together key segments of the media industry, including film, television, animation, visual effects, gaming and comics (AVGC), on a single platform.

Speaking on the occasion, Delhi Chief Minister Rekha Gupta described the initiative as a milestone in positioning Delhi as a global media and entertainment hub. She said, the project aligns with Prime Minister Narendra Modi’s Make in India vision and will further strengthen the country’s creative economy. On the occasion, Delhi Tourism Minister Kapil Mishra said, under the leadership of Chief Minister Rekha Gupta, the government is committed to developing Delhi as a preferred destination for investors, producers and creative professionals from across the world. He added that the city’s rich talent pool and technical expertise will play a crucial role in achieving this vision.

**CB/VISHNU/ISHANI/2235 HRS**

**SWATI MP-II 28.03.2026**

**IPL CRICKET**

The 19th edition of the Indian Premier League (IPL) Cricket will get underway in Bengaluru this evening. In the opening match, defending champions Royal Challengers Bengaluru will face Sunrisers Hyderabad at the M. Chinnaswamy Stadium. The match is scheduled to begin at 7:30 PM Indian Standard Time. The two-month-long tournament will continue till 31st of May.

Royal Challengers Bengaluru will begin their title defence at home under new captain Rajat Patidar. Sunrisers Hyderabad will be led by stand-in captain Ishan Kishan, who takes charge after Australian pacer Pat Cummins was ruled out due to injury. The Impact Player rule, continuing this season, is expected to play a key role in team strategies.

Meanwhile, In a departure from the league's usual high-octane pageantry, the Board of Control for Cricket in India (BCCI) has cancelled the traditional opening ceremony. The decision serves as a mark of respect for the 11 fans who lost their lives in a stampede outside the stadium

during celebrations of Royal Challengers Bengaluru’s title win in June last year. Officials have also announced that 11 seats at the stadium will remain permanently vacant this season in their memory. <><><>

**BIMAL/CB/NET/0422 HRS**

**SWATI MP-I 28.03.2026**

**VP-JHARKHAND VISIT**

Vice President CP Radhakrishnan will attend the 15th convocation ceremony of Indian Institute of Management (IIM), Ranchi and the launch of a Virtual Reality Case Repository at Ranchi in Jharkhand today.

Union Education Minister Dharmendra Pradhan, Minister of State for Defence Sanjay Seth, Jharkhand Chief Minister Hemant Soren, Governor Santosh Kumar Gangwar, and Rajya Sabha Deputy Chairman Harivansh Narayan Singh will also be present on the occasion.

The Vice President will arrive at Birsa Munda Airport today and proceed to Ulihatu village in Khunti, the birthplace of tribal freedom fighter Birsa Munda, where he will meet his descendants and pay floral tributes. Mr Radhakrishnan will also pay floral tributes at Birsa Munda’s statues at the Birsa Munda Complex and Birsa Chowk in Ranchi. Later, he will attend the IIM Ranchi convocation as Chief Guest. <><><>

**MAHVISH RAHMAN/RANCHI/MAIL/0421 HRS**

**SWATI MP-II 28.03.2026**

**IRAN-ISRAEL ATTACK**

Tensions continue to remain high in West Asia as Israel intensified strikes on Iran’s key steel, power and nuclear facilities last night, further escalating the ongoing conflict. Tehran has condemned the attacks, saying they undermine diplomatic efforts and contradict the extended deadline for negotiations.

Iran's Foreign Minister Abbas Araghchi in a social media post warned that Tehran will impose a heavy price on Israel following strikes on key infrastructure, including two of Iran’s largest steel plants and sensitive nuclear facilities. Mr Araghchi said, Israel had targeted major industrial

assets such as steel factories, a power plant, and civilian nuclear sites, adding that the strikes were allegedly carried out in coordination with the United States.

**PTI/VINOD KUMAR/DUBAI/MAIL/0533 HRS**

**SWATI MP-I 28.03.2026**

**DGCA-VVIPs GUIDELINES**

The Directorate General of Civil Aviation (DGCA) has issued guidelines for aircraft operators flying VVIPs, including Chief Ministers, Union Ministers and Governors, to enhance safety during such operations. The DGCA said, the guidelines are applicable to non-scheduled aircraft and helicopter operators carrying VVIPs, in view of concerns arising from past accidents and incidents during such operations.

DGCA in a statement said analysis of past incidents during aircraft operations to and from airstrips and temporary helipads, particularly during election-related flying, has often revealed violations of laid-down procedures, compromising safety. It emphasised strict adherence to operational protocols, especially in challenging conditions such as temporary helipads and remote airstrips, and called for better coordination among operators, crew and local authorities to ensure safe VVIP movement. The DGCA also underlined that pilots must not be subjected to any pressure while taking safety-related decisions, and the final authority in such matters rests with the pilot-in-command. It specified that only properly maintained aircraft, preferably twin-engine, with adequate crew should be used for VVIP operations.

**CB/VISHNU/ISHANI/0550 HRS**

**SWATI MP-II 28.03.2026**

**GOYAL-WTO MEETINGS**

Commerce and Industry Minister Piyush Goyal has said that rebuilding trust is essential to revitalising consensus-driven decision-

making, which is non-negotiable and bedrock of the World Trade Organisation. Mr Goyal said this while addressing a Ministerial Breakout Session at the 14th Ministerial Conference of the World Trade Organization in Cameroon. In a social media post, the Minister said, a truly integrated multilateral trading system can only flourish when its institutional framework remains cohesive, resilient, and aligned with the shared aspirations of its members. He also stressed the importance of undertaking a comprehensive and constructive stock-take of the present impasse, with a focus on understanding the underlying causes, while ensuring that discussions remain transparent, inclusive, and member-driven.

**CB/VISHNU/RISHU/0546 HRS**

**SWATI MP-I 28.03.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Sub-Himalayan West Bengal and Sikkim today. Bihar, West Bengal and Sikkim will experience thunderstorms and hailstorms for the day. The weather agency has forecast thundersqualls over Gangetic West Bengal, Himachal Pradesh and Odisha today. The Met Department has also predicted thunderstorms and lightning over Punjab, Bihar, Chhattisgarh, Jharkhand, Telangana and West Rajasthan. Similar conditions are expected over Ladakh, Jammu and Kashmir, Andhra Pradesh, Kerala, Mahe, South Interior Karnataka, Vidarbha, and the Northeastern states. Coastal Karnataka will experience hot and humid weather until tomorrow.

**RISHU/0630**